## బీసీ గురుకులాలకు 160 కోట్లు విడుదల

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాల సొసైటీ పరిధిలోని పాఠశాలలు, జూనియర్ కాలేజీల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 160.28 కోట్లను విడుదల చేసింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

## పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలి

హైదరాబాద్, మార్చి6 (నమస్తే తెలంగాణ) : బీసీ సంక్షేమ హాస్టళ్లలోని పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాల మాయదేవి సూచించారు. అన్ని జిల్లాల బీసీ సంక్షేమాధికారులతో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. హాస్టళ్లలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్న ఆమె మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. సమీక్షలో జేడీ చంద్రశేఖర్, బీసీ సంక్షేమశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో 10 మాల్‌ప్రాక్టీస్ కేసులు

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): ఇంటర్ వార్షిక పరీక్షల్లో బుధవారం 10 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. పెద్దపల్లిలో 4, కరీంనగర్‌లో 1, జగిత్యాలలో 3, నిజామాబాద్ జిల్లాలో 2 చొప్పున విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడుతుండగా, అధికారులు పట్టుకొన్నారు. బుధవారం ఫస్టియర్ విద్యార్థులకు గణితం పేపర్ – 1బీ, జువాలజీ, చరిత్ర పేపర్లకు పరీక్షలు జరిగాయి. 4,26,197 మందికి 4,10,992 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. 15,205 (3.5శాతం) మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు రూ.3 కోట్లు

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): మహా శివరాత్రి ఉత్సవాల కోసం ప్రభుత్వం స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ ఫర్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ పథకం కింద దేవాదాయ శాఖకు 3 కోట్లు విడుదల చేసింది. మెదక్ జిల్లా నాగసానిపల్లి ఏడుపాయల వనదుర్గా మాత ఆలయానికి 2 కోట్లు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయం కోసం కోటి కేటాయించారు.

# ఆర్టీసీపై 'ఓవర్‌లోడ్'!

- పెరిగిన ఆక్యుపెన్సీ రేషియో తగ్గిన ఆదాయం
- బస్సుల్లో కెపాసిటీకి మించి ప్రయాణికులు
- అధిక లోడ్‌తో దెబ్బ తింటున్న బస్సులు
- కొత్త బస్సులు ఎన్ని వస్తున్నా అరకొరగానే..
- రుణాలిచ్చేందుకు ముందుకురాని బ్యాంకులు

*ప్రగతిరథ చక్రాలు ఆపసోపాలు పడుతున్నాయి. మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆర్టీసీలో ఆక్యుపెన్సీ రేటు పెరిగినా ఆదాయం మాత్రం తగ్గింది. కనీసం తీసుకున్న రుణాలు చెల్లించడానికి కూడా అవస్థలు పడాల్సి వస్తున్నది. వడ్డీల కిదే ఏటా రూ.750 కోట్లు చెల్లించాల్సి ఉన్నది. దీంతో ఆర్టీసీని ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నాయి. ఫలితంగా ఏటేటా ఆర్టీసీ ఆస్తులు తరుగుతున్నాయి.*




హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో టీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో పెరుగుతున్నా, ఆదాయం మాత్రం తగ్గుతూ వస్తున్నది. మహాలక్ష్మి పథకంతో ప్రయాణికుల రద్దీ మరింత ఎక్కువైంది. ఈ పథకం అమలుకు ముందు బస్సుల్లో సీట్ల భర్తీ నిష్పత్తిని తెలిపే ఓఆర్ (ఆక్యుపెన్సీ రేషియో) 65–68 శాతం ఉంటే, ఇప్పుడు తరచూ 100 శాతం దాటుతున్నది. ఫిబ్రవరిలో ఏకంగా 114.28 శాతం, 108.38 శాతంగా నమోదైంది. గతంలో 8 లక్షల కిలోమీటర్లు దాటిన బస్సులను తుక్కుగా మార్చేవారు. ఇప్పుడు 14–15 లక్షల కిలోమీటర్లు దాటినా వాటినే నడుపుతున్నారు. పాత బస్సులు పలుసార్లు బ్రేక్‌డౌన్ అవుతున్నాయి. అయినా సంస్థకు రోజువారీ వచ్చే ఆదాయం మాత్రం పెరగడం లేదని, నిర్వహణ సమస్యలు సైతం అధికం కావడంతో తీవ్రంగా శ్రమించాల్సి వస్తున్నదని మెకానిక్‌లు వాపోతున్నారు. కెపాసిటీ పెరిగి అధిక లోడ్ కారణంగా బస్సులు దెబ్బతింటున్నాయి. అప్పుడప్పుడూ కొత్త బస్సులు వస్తున్నా మొత్తం బస్సులతో పోలిస్తే వాటి సంఖ్య అరకొరగానే ఉంటుంది. పాత బస్సుల స్థానంలో కొత్తవి ప్రవేశపెట్టడంతో పాటు పెరిగిన రద్దీకి తగ్గట్టు అదనపు బస్సులను అందుబాటులోకి తీసుకురావాల్సి ఉన్నది. ఆర్టీసీలో రాష్ట్రవ్యాప్తంగా 9,200 (అద్దెబస్సులు సహా) బస్సులు నడుస్తున్నాయి. వీటిలో 5,000 బస్సులకు పైగా పాతవే.

### భారీ అప్పుల్లో టీఎస్‌ఆర్టీసీ

ఇప్పటికే భారీ అప్పుల్లో ఉన్న ఆర్టీసీ అతికష్టం మీద రూ.1000 కోట్ల రుణాలను తీసుకున్నది. గతంతో పోలిస్తే ప్రయాణికుల సంఖ్య పెరిగినా, నేరుగా వచ్చే ఆదాయం రూ.450 కోట్ల నుంచి రూ.270 కోట్లకు తగ్గినట్లు తెలుస్తున్నది. మహాలక్ష్మి పథకం 'జీరో' టికెట్ల కింద ఆర్టీసీకి నెలకు రూ.300 కోట్లు ఇస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. అయితే అప్పు ఇచ్చే బ్యాంకులు మాత్రం ఆర్టీసీకి ప్రయాణికుల నుంచి నేరుగా వచ్చే ఆదాయాన్నే పరిగణనలోకి తీసుకుంటున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2023 ఏప్రిల్ నాటికి సంస్థ సుమారు రూ.10 వేల కోట్ల నష్టాల్లో ఉన్నది. దీనికి తోడు బస్సుల నిర్వహణ వ్యయమూ పెరిగింది. సంస్థ ఆదాయం పెరిగినా అదే స్థాయిలో ఖర్చులు కూడా పెరిగిపోయాయి.

### ఉద్యోగుల భవిష్యనిధికే 1,450 కోట్ల బాకీ

ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నాటి పీఆర్సీకి సంబంధించి 50 శాతం బాండ్ల రూపంలో చెల్లించాల్సిన బకాయిలతోపాటు 2017, 2021 పీఆర్సీలను అమలు చేయాల్సి ఉంది. ఉద్యోగుల భవిష్యనిధి (పీఎఫ్) కింద ఆర్టీసీ యాజమాన్యం సుమారు రూ.1,450 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉంది. కొంతకాలంగా ఉద్యోగుల వేతనాల నుంచి మినహాయించిన సొమ్ముతోపాటు యాజమాన్యం చెల్లించాల్సిన వాటా ధనాన్ని చెల్లించకపోవడంతో రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన ఆర్థికసాయం సకాలంలో అందడం లేదు. అలాగే ఉద్యోగులు ఏ కారణంతోనైనా మృత్యువాత పడితే.. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎంప్లాయీస్ డిపాజిట్ లింక్‌డ్ ఇన్సూరెన్స్ స్కీం కింద రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు వచ్చే ఆర్థికసాయమూ నిలిచిపోయింది.

## కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి 1,080 కోట్ల బకాయి

ఆర్టీసీ ఉద్యోగుల కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి సంస్థ యజమాన్యం సుమారు రూ.1,080 కోట్లు బకాయి పడింది. ఎస్ఆర్‌బీఎస్ కింద ఉద్యోగుల వేతనాల నుంచి మినహాయించిన సుమారు రూ.400 కోట్లను యాజమాన్యం దారి మళ్లించింది. కొన్నేండ్లుగా బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి వడ్డీ కింద తీసుకొచ్చిన రుణాలు సుమారు రూ.4 వేల కోట్లకు చేరుకోగా, వడ్డీల కింద ఏటా రూ.750 కోట్లు చెల్లించాల్సి వస్తున్నది. అంతేకాకుండా రవాణా శాఖకు మరో రూ.780 కోట్ల బకాయిలు, ఉద్యోగుల పీఆర్సీ బాండ్ల బకాయిలు రూ.450 కోట్ల వరకు ఉన్నాయి.

## గ్రూప్-2, గ్రూప్-3 ఖాళీలను పెంచండి

### సీఎం రేవంత్‌రెడ్డికి నిరుద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ) : గ్రూప్–2, గ్రూప్–3 పోస్టులను పెంచకుండా పరీక్ష తేదీలను మాత్రమే ప్రకటించడం సరికాదని నిరుద్యోగ అభ్యర్థులు పేర్కొన్నారు. పోస్టుల పెంపు కోసం లక్షలాది మంది నిరుద్యోగుల ఎదురుచూస్తున్నారని తెలిపారు. రెండేండ్లుగా నోటిఫికేషన్లు లేవని, కొత్త ప్రభుత్వంలో కూడా గత కేసీఆర్ సర్కార్ ఇచ్చిన నోటిఫికేషన్–2022లో ప్రకటించిన పోస్టులను వేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక గ్రూప్ 2, 3 పోస్టులు పెంచుతామని సీఎం రేవంత్ గతంలో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఏడాదిలోపు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పడంతో లక్షలాది మంది నిరుద్యోగులు లైబ్రరీలకు, స్టడీ రూమ్‌లకు పరిమితమయ్యారని పేర్కొన్నారు. తీరా పాత నోటిఫికేషన్ ప్రకారం పరీక్షల తేదీలను ప్రకటించడం విచారకరమని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించి.. గ్రూప్ 2 పోస్టులను 2వేలు, గ్రూప్ 3 పోస్టులను 3వేలకు పెంచాలని నిరుద్యోగులు కోరారు.

## 'గృహజ్యోతి' పేరుతో అసైన్డ్ భూమికి ఎసరు

- జీరో బిల్లు ముసుగులో సేల్ డీడ్ పత్రాలపై సంతకాలకు యత్నం
- రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాటలు విని ఫీల్డ్ అసిస్టెంట్ నిర్వాకం
- బాధితులు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు

శివ్వంపేట, మార్చి 6: గృహజ్యోతి పేరిట ఏకంగా భూమికి ఎసరు పెట్టారు కొందరు రియల్ వ్యాపారులు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లికి చెందిన రాయెల్లి సులోచన కొన్నేండ్ల క్రితం జీవనోపాధి కోసం సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలకు వలస వెళ్లారు. వారికి కొంతాన్‌పల్లి గ్రామంలో పట్టా భూమితోపాటు సర్వేనంబర్ 433/6/1లో ఎకరం అసైన్డ్ భూమి ఉంది. ఆ భూమిని దక్కించుకునేందుకు రియల్ వ్యాపారులు పక్కా స్కెచ్ వేశారు. ఈ క్రమంలో గుమ్మడిదలలో ఉంటున్న రాయెల్లి సులోచనకు ఫీల్డ్ అసిస్టెంట్ కుల్ల రాములు ఫోన్‌చేసి గృహజ్యోతి ద్వారా జీరో బిల్లు పొందేందుకు సంతకాలు కావాలని, వెంటనే గ్రామానికి రావాల్సిందిగా కోరాడు. దీంతో మంగళవారం సులోచన తన కొడుకు శ్రీనివాస్‌తో కలిసి గ్రామానికి వచ్చింది. గ్రామపంచాయతీ వద్ద భూమి అమ్మకం పేరిట పత్రాలు సిద్ధం చేశారు. ఈ క్రమంలో బాండు పేపర్లపై సంతకాలు తీసుకునేందుకు ఫీల్డ్ అసిస్టెంట్ కుల్ల రాములు ప్రయత్నిస్తుండగా సులోచన కొడుకు శ్రీనివాస్ గుర్తించాడు.



నకిలీ ధ్రువపత్రాలు చూపుతున్న బాధితులు రాయెల్లి సులోచన, కుమారుడు శ్రీనివాస్

వంద రూపాయల బాండ్లపై సేల్‌డీడ్ తోపాటు రశీదు పత్రాలు ఉన్నాయి. ఆ పత్రాల్లో సులోచనకు సంబంధించిన ఎకరం భూమి మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా గుండ్లపోచంపల్లి, లక్ష్మీనగర్ కాలనీకి చెందిన పసుపులేటి సుదర్శన్‌కు రూ.6.50 లక్షలకు అమ్మినట్టు రాసి ఉంది. దానిని గమనించి బాండ్ పేపర్లు లాక్కుని తల్లీకొడుకులు ఫీల్డ్ అసిస్టెంట్‌ను నిలదీశారు. పలువురు రియల్ వ్యాపారుల ఒత్తిడి మేరకు ఈ పని చేశానని ఫీల్డ్ అసిస్టెంట్ చెప్పడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాయెల్లి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపారు.

## చర్లపల్లి టర్మినల్‌కు మోక్షమెప్పుడు?

- డిసెంబర్‌లోనే పూర్తిచేస్తామన్న రైల్వేశాఖ
- ఇప్పటి వరకు 70 శాతం పనులే పూర్తి

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): దక్షిణ మధ్య రైల్వే జోన్, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే ఆధ్వర్యంలో చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో టర్మినల్ పనులు మూడేండ్లుగా నత్తనడకన కొనసాగుతున్నాయి. గత డిసెంబర్ నాటికే టర్మినల్ పూర్తి కావాల్సి ఉన్నా, ఇప్పటిదాకా 70–80 శాతం పనులే పూర్తయినట్టు తెలుస్తున్నది. ఈ నెల 4, 5 తేదీల్లో నగరంలో పర్యటించిన ప్రధాని మోదీ.. సనత్‌నగర్–మౌలాలి విద్యుద్దీకరణ పనులు, లింగంపల్లి–ఘట్‌కేసర్ ఎంఎంటీఎస్ నూతన సర్వీసులను ప్రారంభించారు. చర్లపల్లి టర్మినల్ పనులు పూర్తి కాకపోవటంతోనే దాన్ని ప్రారంభించేందుకు ఆయన ఆసక్తి చూపలేదని తెలిసింది. టర్మినల్‌ను ఫిబ్రవరి చివరి నాటికి అందుబాటులోకి తీసుకొస్తామని దక్షిణ మధ్య రైల్వే జోన్ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ స్వయంగా ప్రకటించారు. కానీ, ఫలితం లేదు. సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లలో రైళ్ల రాకపోకల వల్ల పడుతున్న ఒత్తిడిని తగ్గించేందుకు ఈ టర్మినల్‌ను ఏర్పాటు చేస్తున్నారు. నిర్మాణానికి బడ్జెట్‌లో రూ.220 కోట్లు కేటాయించారు. కాజీపేట, నల్లగొండ రైల్వేమార్గాల నుంచి వచ్చే రైళ్లను చర్లపల్లి టెర్మినల్‌లో నిలిపి, అక్కడి నుంచే వెనక్కి పంపిస్తారు. దీంతో ప్రధాన రైల్వేస్టేషన్లలో రద్దీకి పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు. అయితే, చర్లపల్లి టర్మినల్ నుంచి నగరంలోకి రవాణా అనుసంధానంపై మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించలేదు. టర్మినల్ ప్రారంభానికి ముందే అక్కడ ఆర్టీసీ బస్సులు, ఆటోలు, కార్లు ఇతర రవాణా సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా, ఆ దిశగా చర్యలు లేకపోవటం గమనార్హం.

## దూరప్రాంత ప్రయాణికులకు ఆర్టీసీ రాయితీ

- లహరి బస్సులు తిరిగే రూట్లలో 10 శాతం రాయితీ
- వేసవి ప్రత్యేకంగా టీఎస్‌ఆర్టీసీ డిస్కౌంట్ ఆఫర్

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రాయితీ ప్రకటించింది. ప్రయాణికుల సౌకర్యార్థం లహరి ఏసీ స్లీపర్, ఏసీ స్లీపర్ కమ్ సీటర్ బస్సుల్లో బెర్త్‌లపై 10 శాతం రాయితీ కల్పించాలని టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. సాధారణ టికెట్ ధరలో ప్రయాణికులు బుక్ చేసుకునే బెర్త్‌లపై 10 శాతం డిస్కౌంట్‌ను కల్పించనున్నది. లహరి ఏసీ స్లీపర్, ఏసీ స్లీపర్ కమ్ సీటర్ బస్సులు తిరిగే అన్ని రూట్లలోనూ ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపింది. ఏప్రిల్ 30 వరకు ఈ డిస్కౌంట్ ఆఫర్ అమలులో ఉంటుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. లహరి ఏసీ స్లీపర్ బస్సులు హైదరాబాద్ నుంచి చెన్నై, తిరుపతి, విశాఖపట్నం, బెంగళూరు రూట్లలో నడుస్తున్నాయి. లహరి ఏసీ స్లీపర్ కమ్ సీటర్ సర్వీసులు హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్‌కు, గోదావరిఖని–బెంగళూరు, కరీంనగర్–బెంగళూరు, నిజామాబాద్–తిరుపతి, నిజామాబాద్–బెంగళూరు, వరంగల్–బెంగళూరు రూట్లలో తిరుగుతున్నాయి.

## విజయవంతంగా పల్స్ పోలియో

- రాష్ట్రవ్యాప్తంగా 40.77 లక్షల మంది చిన్నారులకు పంపిణీ
- తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడి

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్టు రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 40,77,474 మంది 0–5 ఏండ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. 40,57,320 మందికి చుక్కలు వేయడం లక్ష్యంగా కార్యక్రమం చేపట్టారు. బూత్‌ల ఏర్పాటుతోపాటు ఇంటింటికీ కార్యకర్తలు వెళ్లారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. లక్ష్యానికి మించి 40,77,477 మందికి 100.5 శాతం పోలియో చుక్కలు వేశారు. వలస కూలీల కాలనీలు, హైరిస్క్ ఏరియాల్లో 76,058 మందికి, ప్రభావిత ప్రాంతాల్లో 1,44,857 మంది చిన్నారులకు వ్యాక్సిన్ పంపిణీ చేశారు. నాలుగు రోజులపాటు నిర్వహించిన పోలియో కార్యక్రమంలో తొలిరోజు అత్యధికంగా 37,53,814 మందికి, రెండోరోజు 1,05,729 మందికి, మూడోరోజు 1,70,020 మందికి, చివరిరోజు 47,914 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్టు రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వెల్లడించారు.

## 5 నిమిషాల్లోనే బయాప్సీ ఫలితాలు

- వైద్య, సాంకేతిక రంగంలో ఏఐజీ మరో విప్లవం
- దవాఖాన చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి బృందం వెల్లడి



హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 6 (నమస్తే తెలంగాణ): వైద్య సాంకేతిక రంగంలో హైదరాబాద్‌లోని ఏఐజీ దవాఖాన మరో విప్లవం సృష్టించింది. ఆసియా, పసిఫిక్‌లోనే తొలిసారిగా 'వివాస్కోప్' అనే సరికొత్త ఇన్‌స్టంట్ పాథాలజీ పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. సాధారణంగా బయాప్సీ ఫలితాలు రావాలంటే కనీసం 5 రోజుల సమయం పడుతుంది. కానీ వివాస్కోప్ పద్ధతి ద్వారా కేవలం ఐదు నిమిషాల్లోనే బయాప్సీ ఫలితాలు తెలుసుకోవచ్చని ఏఐజీ దవాఖాన చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. వివాస్కోప్ ఆవిష్కరణ సందర్భంగా డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడారు. వివాస్కోప్ ద్వారా బయాప్సీ ఫలితాలను కేవలం 5 నిమిషాల్లోనే తెలుసుకోవచ్చని, దీని వల్ల సరైన సమయంలో రోగ నిర్ధారణ జరిపి, రోగికి సకాలంలో చికిత్స అందించే వీలుంటుందని తెలిపారు. జీఐ క్యాన్సర్‌కు సంబంధించిన అత్యవసర పరిస్థితుల్లో తక్షణ నిర్ణయాలు తీసుకోవడంలో ఈ పద్ధతి కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఏఐజీ డైరెక్టర్ డాక్టర్ జీవీ రావు, పాథాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ వివాస్కోప్ పద్ధతి వైద్యరంగంలో కొత్త శకాన్ని నిర్వచిస్తుందని, వేగవంతమైన బయాప్సీ ఫలితాలతో స్పష్టమైన వ్యాధి నిర్ధారణ, ఆపరేషన్ థియేటర్‌లోనే చికిత్స ప్రణాళికపై నిర్ణయం తీసుకునేలా వైద్యులకు తగిన సమాచారం అందుతుందని చెప్పారు.

# డిప్యూటేషన్లకు టీచర్ల ప్రయత్నాలు

- 'పది' పరీక్షలకు ముందే పైరవీలు
- ఉన్నతాధికారుల తర్జనభర్జన
- జూన్‌లో ఇచ్చే ఆలోచనలో విద్యాశాఖ

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ) : పదో తరగతి వార్షిక పరీక్షలు ముంచుకొస్తున్నాయి. ఈ క్రమంలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు విద్యాశాఖ ప్రత్యేక దృష్టిపెట్టింది. ఇందుకు కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు కలిసికట్టుగా కృషిచేస్తున్నారు. ఇలాంటి క్లిష్టసమయంలో కొంతమంది టీచర్లు డిప్యూటేషన్లు, ఆన్‌డ్యూటీల కోసం ప్రయత్నిస్తున్నారు. కీలకమైన పదో తరగతి పరీక్షలకు ముందు తమ తమ ప్రయత్నాల్లో తలమునకలయ్యారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో కొంత మంది టీచర్లు ఆన్‌డ్యూటీలు, డిప్యూటేషన్ల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధుల ద్వారా ఒత్తిడి తెస్తున్నారు. సిఫారసు లేఖలు తీసుకొచ్చి అవకాశం కల్పించాలంటూ పైరవీలు చేస్తున్నారు. విద్యాశాఖకు వచ్చే వినతుల్లో ఆన్‌డ్యూటీలు, డిప్యూటేషన్లకు సంబంధించినవే ఉంటున్నాయి. ఇది చాలదంటూ ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల నుంచి ఫోన్లు చేయిస్తున్నారు. దీంతో ఉన్నతాధికారులు తర్జభర్జన పడుతున్నారు.

### తాకిడికి తట్టుకోలేక..

ఇటీవలికాలంలో విద్యాశాఖలో డిప్యూటేషన్లు, ఓడీలపై కొంతమందికి స్థానచలనం కల్పించారు. ఈ విషయం ఈ నోటా.. ఆ నోటా ఉపాధ్యాయవర్గాలకు పాకింది. దీంతో ఆశావహులు విద్యాశాఖ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఓడీలు, డిప్యూటేషన్ల కోసం రోజు వచ్చే వారి తాకిడిని తట్టుకోలేక ఓ ఉన్నతాధికారి మధ్యాహ్నం తర్వాత కార్యాలయంలో ఉండటం లేదంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

### జూన్‌లోనే..

టీచర్ల డిప్యూటేషన్లు, ఆన్‌డ్యూటీలు ఏమైనా ఉంటే జూన్‌లో చేపట్టాలని విద్యాశాఖ యోచిస్తున్నది. విద్యాసంవత్సరం ప్రారంభం కనుక ఈ సమయంలో ఇవ్వడం ఉత్తమమని భావిస్తున్నది. ఇటీవలే ఓ టీచర్ బదిలీ కోసమని ఉన్నతాధికారిని కలవగా, ఇప్పుడైతే వీలుపడదని, జూన్‌లో చేపడతామని చెప్పినట్టు తెలిసింది. అది కూడా డిప్యూటేషన్ లేదంటే ఆన్‌డ్యూటీ ఇస్తామే తప్ప బదిలీ సాధ్యంకాదని చెప్పినట్టు సమాచారం.

## పది పరీక్షలకు 12 మంది పరిశీలకులు

**జిల్లా స్థాయిలో నియమించిన విద్యాశాఖ**

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ) : పదోతరగతి వార్షిక పరీక్షల్లో నిరుడు చోటుచేసుకొన్న పరిణామాల నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ అప్రమత్తమైంది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నది. పరీక్షల దృష్ట్యా 12 మంది జిల్లాస్థాయి పరిశీలకులను నియమించింది. విద్యాశాఖలో పనిచేస్తున్న ఉన్నతాధికారుల్లో ఒక్కరికి రెండు, మూడు జిల్లాల చొప్పున పరిశీలకులుగా బాధ్యతలు అప్పగించింది. వీరు పరీక్షలు సజావుగా నిర్వహించడం, పేపర్ లీకేజీలు, లీకేజీ పుకార్లను అరికట్టడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఎం రాధారెడ్డి (హైదరాబాద్, మెదక్, సంగారెడ్డి), సీహెచ్ రమణకుమార్ (నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి), జీ ఉషారాణి ( రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి), ఎస్ విజయలక్ష్మీబాయి ( వరంగల్, జనగామ, హనుమకొండ), ఎస్ శ్రీనివాసాచారి ( ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం), పీ రాజీవ్ ( ములుగు, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి), ఎం సోమిరెడ్డి (కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట), కే సత్యనారాయణరెడ్డి (ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్), పీ మదన్‌మోహన్ ( నిజామాబాద్, కామారెడ్డి), ఏ ఉషారాణి (పెద్దపల్లి, జగిత్యాల, మంచిర్యాల), బీ వెంకటనర్సమ్మ ( నాగర్‌కర్నూల్, వనపర్తి), ఈ విజయలక్ష్మి(మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల) జిల్లాలను కేటాయించారు.

## శ్రీశైలం, సాగర్ నుంచి అక్రమంగా నీటి మళ్లింపు

- ఆంధ్రప్రదేశ్‌ను వెంటనే అడ్డుకోండి
- కేఆర్ఎంబీకి తెలంగాణ సర్కారు లేఖ

హైదరాబాద్, మార్చి6 (నమస్తే తెలంగాణ): ట్రిబ్యునల్–1 అవార్డుకు విరుద్ధంగా శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్ల నుంచి ఏపీ ప్రభుత్వం అక్రమంగా బేసిన్ అవతలికి పెద్ద మొత్తంలో నీటిని మళ్లిస్తున్నదని తెలంగాణ సర్కారు తీవ్రంగా ఆక్షేపించింది. నీటిని మళ్లించకుండా ఏపీని వెంటనే నిలువరించాలని కేఆర్ఎంబీని డిమాండ్ చేసింది. ఈ మేరకు కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్‌కు తెలంగాణ రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా బుధవారం లేఖను రాశారు. ట్రిబ్యునల్–1 ప్రకారం శ్రీశైలం నుంచి కేవలం 15 టీఎంసీలను మాత్రమే చెన్నై తాగునీటి అవసరాలకు కేటాయించిందని గుర్తుచేశారు. అందుకు విరుద్ధంగా ఏపీ ఇప్పటికే 51 టీఎంసీలను బేసిన్ అవతలికి తరలించిందని మండిపడ్డారు. ఈ ఏడాది తీవ్ర నీటిఎద్దడి నెలకొన్నదని, ఈ నేపథ్యంలో కేవలం తాగునీటి అవసరాలకే రిజర్వాయర్లలోని జలాలను వినియోగించుకోవాలని త్రీమెన్ కమిటీలోనూ నిర్ణయించామని పేర్కొన్నారు. ఏపీ సర్కారు మాత్రం పెద్ద మొత్తంలో రెండు రిజర్వాయర్ల నుంచి జలాలను తాగునీటి పేరు చెప్పి సాగు నీటి కోసం, అదీ బేసిన్ అవతలికి మళ్లిస్తున్నదని తెలంగాణ ఆరోపించింది. ప్రస్తుతం, వచ్చే సంవత్సరం వరకు తెలంగాణకు దాదాపు 11.76 టీఎంసీల మేరకు తాగునీరు అవసరమవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రిజర్వాయర్లలో నీటి నిల్వలను తెలంగాణకు కేటాయించాలని కోరారు.



## ముస్లిం ఉద్యోగులకు ప్రత్యేక అనుమతి

హైదరాబాద్, మార్చి6 (నమస్తే తెలంగాణ): రంజాన్ ఉపవాస దీక్షల నేపథ్యంలో ప్రత్యేక ప్రార్థనలకు ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు గంట ముందుగానే కార్యాలయం నుంచి వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 12 నుంచి ఏప్రిల్11 వరకు ఉత్తర్వులు అమలులో ఉంటాయని తెలిపింది.

### రంజాన్ ఏర్పాట్ల పరిశీలన

హజ్‌హౌజ్ మసీద్‌లో రంజాన్ ప్రత్యేక ప్రార్థనల నిర్వహణ ఏర్పాట్లను బుధవారం వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ పరిశీలించారు. ప్రార్థనలకు, ఇఫ్తార్ విందుకు ఇబ్బందులు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## అనుమతులుంటేనే రోడ్లకు గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు రోడ్డుసౌకర్యంతోపాటు, వివిధ జాతీయ రహదారుల నిర్మాణంలో వేగం పెంచేందుకు సంబంధిత శాఖలు పారదర్శకంగా స్పందించాలని అటవీశాఖ కోరింది. సరైన అనుమతులు ఉంటేనే యూజర్ ఏజెన్సీలు పనులను ప్రారంభించేలా చూడాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. పంచాయతీరాజ్, రోడ్లు–భవనాలు, జాతీయ రహదారుల విభాగం అధికారులతో పీసీసీఎఫ్ (అటవీ అనుమతులు) ఎంసీ పర్గెయిన్ అరణ్యభవన్‌లో బుధవారం సమావేశం అయ్యారు. కేంద్ర అటవీశాఖ ప్రాంతీయ అధికారి (చెన్నై) త్రినాథ్‌కుమార్ సమావేశానికి హాజరై అటవీ అనుమతుల విధానంలో పాటించాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. పంచాయతీరాజ్‌శాఖ పరిధిలో 36, పీఎం గ్రామ సడక్ యోజన 40, జాతీయ రహదారులు 5, ఆర్అండ్‌బీ 5, జాతీయ రహదారులు మంత్రిత్వశాఖ 19, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఫేజ్–2లో 32, ఫేజ్–3లో 21 రహదారులకు సంబంధించిన సమీక్ష నిర్వహించారు.


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on @SCRailwayindia

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును

**'ఇ'–వేలం లీజింగ్ ఆక్షన్ కేటలాగ్ నం.ADVT/8/23-24 ద్వారా అడ్వర్‌టైజ్‌మెంట్ హక్కుల కాంట్రాక్ట్‌ల కొరకు గుంటూరు డివిజన్ యొక్క మంత్లీ కేటలాగ్**

PUB/0235

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు డివిజన్, గుంటూరువారు ireps వెబ్ పోర్టల్ యొక్క ఇ–వేలం లీజింగ్ మాడ్యూల్ ద్వారా ఇ–బిడ్లు కోరుతున్నారు. కేటలాగ్‌ల వివరాలు దిగువ ప్రచురించబడినవి

**కమర్షియల్ పబ్లిసిటీ**

| క్ర. సం. | కాంట్రాక్ట్ రకం | స్టేషన్/లొకేషన్ /రేక్ లింక్ | TVs సంఖ్య | కాంట్రాక్ట్ కాలం | బయానా విలువ | వేలం ప్రారంభ తేది మరియు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | RDN లొకేషన్ల వద్ద బోర్డుల ద్వారా అడ్వర్‌టైజ్‌మెంట్లు | గుంటూరు రైల్వే స్టేషన్ (ప్యాకేజ్ నం.4) | 2055 చ.అడుగులు | 5 సంవత్సరాలు | బిడ్ విలువలో 5% | 27-03-2024న 12.00 గం. |
| 2 | రైళ్ళ లోపల ల్యామినేటెడ్ బోర్డుల ద్వారా మరియు బయట వినైల్ ర్యాపింగ్ ద్వారా అడ్వర్‌టైజ్‌మెంట్ హక్కులు | Tr.Nos.17261/17262 (రేక్‌ల సంఖ్య 2) | 1410.18 | 5 సంవత్సరాలు | బిడ్ విలువలో 5% | 27-03-2024న 12.00 గం. |
| 3 | | Tr.Nos.17251/07577/07578/17252/17243/17244 (రేక్‌ల సంఖ్య 4) | 3162.87 | 5 సంవత్సరాలు | బిడ్ విలువలో 5% | 27-03-2024న 12.00 గం. |
| 4 | | Tr.Nos.17253/17254/12745/12746 (రేక్‌ల సంఖ్య 3) | 2367.9 | 5 సంవత్సరాలు | బిడ్ విలువలో 5% | 27-03-2024న 12.00 గం. |

డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్ పొందుట మరియు ఇ–టెండర్లలో పాల్గొనుట కొరకు ireps ఇ–వేలం లీజింగ్‌లో తమకుతాము నమోదు చేసుకొనుట టెండరుదారు బాధ్యత. నమోదు కొరకు మరియు ireps పోర్టల్ ద్వారా ఇ–వేలం లీజింగ్‌లో పాల్గొనుట కొరకు ముందస్తు ఆవశ్యకతలు www.ireps.gov.in పోర్టల్ మాన్యువల్ మరియు మార్గదర్శకాల క్రింద లభిస్తాయి. టెండరుదారు ఎప్పుడు కోరితే అపుడు దిగువ సంతకందారు కార్యాలయానికి ఆవశ్యక డాక్యుమెంట్లు దాఖలు చేయాలి. టెండరుకు సంబంధించి చెల్లింపు లేదా అవసరమైన డాక్యుమెంట్ల అప్‌లోడింగ్ సమయంలో IREPS పోర్టల్‌లో కారణమయ్యే ఏవేని అంతరాయాలకు రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. టెండరు ఫారంలో నిర్దిష్ట పరిచిన అన్ని నిబంధనలను నెరవేర్చకుండా స్వీకరించబడిన టెండర్లు వెంటనే తిరస్కరించబడతాయి. పై టెండరు పూర్తి వివరాలు www.ireps.gov.in పోర్టల్ యొక్క ఇ–వేలం లీజింగ్ మాడ్యూల్‌లో లభిస్తాయి.

A0293 సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు



**SUPER HIT... నేడే చూడండి**




**సుదర్శన్** 35 ఎ/సి – ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15, 6.15, 9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.15
తాళ్కూరి 70 ఎంఎం ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 2.00,6.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల 2.00,6.00
లక్ష్మీకళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.30,3.00,8.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.40PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.25PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.50PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.30PM
PVR గలేరియా - పంజాగుట్ట 5.15PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 8.05PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 2.20PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 5.30PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 5.15PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 2.05PM
PVR ఎస్2 - మల్లాపూర్ 1.30PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 1.40PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.05PM
Cinépolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 1.55PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 1.45PM
Cinépolis సుధ - శాలిబండ 4.35PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00PM
మీరజ్ - ఐడిపిఎల్ 11.00PM
మీరజ్ - చందానగర్ 11.00PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.20PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 5.00PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.30PM
INOX జి.ఎస్.ఎమ్ - మలక్‌పేట్ 10.45,4.40PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.35PM
INOX సత్వనెక్సిస్ మాల్స్ - కవాడిగూడ 1.30PM
INOX అశోక - వై.జంక్షన్ 2.10PM
ఎఎంఆర్ - మౌలాలి 10.45,4.15PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.45,4.45PM
MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - అమీర్‌పేట్
MOVIETIME స్కైమాల్ ఎ/సి - సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి
ఎఎఎ - అమీర్‌పేట్ 10.50,4.40PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.45,7.35PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 11.30,7.40PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00,10.35PM
ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 7.30PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.30,6.00PM
ASIAN షా - చింతల్ 11.302.30PM
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,6.30PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.45PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 4.25PM
జెపి - చందానగర్ 10.35,4.35PM
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 4.35PM
ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.30,10.25
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.15,4.15PM

జెమిని 70 ఎ/సి - వరంగల్
ఏషియన్‌శ్రీదేవి - హన్మకొండ
పివిఆర్‌యస్2 - వరంగల్
తిరుమల - కరీంనగర్
రాజేష్ - గోదావరిఖని
దుర్గాకళామందిర్ - జగిత్యాల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళీడీలక్స్ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
యస్ఆర్ శ్రీనివాస - మంథని
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్‌వేణు - నిజామాబాద్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీరామ 70 ఎ/సి - వనపర్తి
SVC ప్రతిమ - కరీంనగర్
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
మహేశ్వరి - నారాయణపేట్
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
శ్రీరమణ - నాగర్‌కర్నూల్
విట్రోస్ సినిప్లెక్స్ - మిర్యాలగూడ
అలంకార్ ఎ/సి - సూర్యాపేట్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
విష్ణురామ్ ఎ/సి - కోదాడ
రామకృష్ణ ఎ/సి - నకిరేకల్
నటరాజ్ ఎ/సి - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
జయడీలక్స్ ఎ/సి - పరకాల
తిరుమల ఎ/సి - ములుగు
లక్ష్మీ ఎ/సి - కోరుట్ల
వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట్
జ్యోతి ఎ/సి - సదాశివపేట్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
వసుంధర ఎ/సి - భువనగిరి
పూర్ణిమ ఎ/సి - రాయచూర్
మిరజ్ ఎ/సి - రాయచూర్
కనకదుర్గ ఎ/సి - గంగావతి
కొడాలిసంగమేశ్వర - సింధనూర్